# మనీ అండ్ బుల్లెట్స్



అడపా చిరంజీవి

# మనీ అండ్ బుల్లెట్స్

రచన

**అడపా చిరంజీవి**

9989043117

e-book (kinige.com): June, 2018

© సర్వహక్కులు రచయితవి

వెల: 60/-

బుక్ వర్క్: **ముమ్మడి హరి ప్రసాద్**



**శ్రీకృష్ణదేవరాయ పబ్లికేషన్స్,**

హైద్రాబాద్.

# మనీ అండ్ బుల్లెట్స్

"పట్టుకోండి... పట్టుకోండి... పట్టుకుంటే పది లక్షలు!" అంటూ పరుగు తీస్తూనే మాటి మాటికీ అరుస్తున్నాడు జోగారావు. అతడి నోటి నుంచి పది లక్షల మాట విన్న ప్రతిసారీ దారినపోతున్న జనం అతడితో చేరి పరుగులు తీస్తున్నారు.

ఆ విధంగా ఆ గుంపులో జనం క్షణక్షణం పాపం పెరిగినట్టు పెరిగిపోతున్నారు.

సరిగ్గా అదే సమయంలో జోగారావు పక్కకి చేరిన ఓ పెద్దమనిషి పరుగు ఆపకుండా "చూడు బాబూ... ఇంతకీ నేను ఎవర్ని పట్టుకోవాలి?" అని అడిగాడు.

"అదిగో, అల్లదిగో... అందరికంటే ముందు బ్లాక్ డ్రస్ వేసుకుని, చూపులకు దొంగకోళ్లు పట్టేవాడిలా ఉన్నాడే... వాణ్ణి పట్టుకోవాలి" కసిగా చూస్తూ చెప్పాడు జోగారావు.

"వాణ్ణి పట్టుకుంటే ఖచ్చితంగా పది లక్షలూ ఇస్తావా?"

"వాణ్ణి పట్టుకోగలనన్న ధీమా అంతుందా? పట్టుకుంటే అన్నమాట ప్రకారం అక్షరాలా పది లక్షలూ ఇస్తాను" నమ్మకంగా చెప్పాడు.

"వాణ్ణి పట్టుకుంటే నీకేంటి లాభం? పది లక్షలు ఇస్తే నీకు నష్టం కాదా? వాడికీ నీకూ ఏంటీ సంబంధం? ఒకవేళ మేమందరం కలిసి వాణ్ని పట్టుకుంటే వాళ్ళకేంటి లాభం" గుక్క తిప్పుకోకుండా తన సందేహాలను అడిగాడా పెద్దమనిషి.

"ఈ కలియుగంలో కూడా యక్షులు ఈ భూమ్మీద తిరుగుతున్నారని నీ ప్రశ్నలు వింటేనే తెలుస్తున్నది. సరే... శ్రమ తెలియకుండా బుద్ధిగా విను. వాడి కథ, నా దీనగాథ చెబుతాను" అంటూ పరుగు ఆపకుండా ఆ పెద్దమనిషికి చెప్పడం ప్రారంభించాడు జోగారావు.

బ్లాక్ డ్రెస్సు ధరించి దాట్ల గుర్రంలా పరుగులు తీస్తున్నవాడి పేరు పండు. వాడి తాత సుబ్బారాయుడికి పేకాట అంటే పంచ ప్రాణాలు. ఒంటిమీద పంచె వుందో ఊడిందో కూడా చూసుకోకుండా పేకాట ఆడేవాడు. గెలుపుకి సంతోషించి, ఓటమికి కృంగిపోయేవాడు కాదు. ఆడటం ప్రధానం. అందులో గొప్ప తృప్తిని పొందేవాడు. ఏదైనా సరే... వ్యసనానికి బానిసైన వాళ్ళ పరిస్థితి అంతే మరి! అలా పాతిక ఎకరాల పంటభూమిని పోగొట్టుకున్నాడు. పేకాట ఆడుతూ చైన్‌స్మోకర్‌లా సిగరెట్లు కాల్చడం వల్ల ఊపిరితిత్తులు పాడై, చివరి ఆట ఆడుతూనే పోయాడు. పోతూ పోతూ ఆయన చేసిన మేలు ఏమిటంటే... కొడుకు నరసింహానికి ఒకే ఒక్క ఎకరం భూమి మిగిల్చిపోయాడు.

తండ్రి జీవితం నుంచి నరసింహం గుణపాఠం నేర్చుకున్నాడు. ఎలాంటి వ్యసనాల జోలికి పోకుండా పదిమందిలో పేరు తెచ్చుకునేలా జీవితం సాగించాడు. ఉన్న ఎకరం భూమినీ సాగు చేస్తూ, ప్రతి సంవత్సరం పంట దిగుబడి పెంచుతూ తన కొడుకు సూరిపండు ఎదిగొచ్చేసరికి మరో తొమ్మిది

ఎకరాల భూమి కొన్నాడు. సూరిపండు ముమ్మూర్తులా తాత పోలికలను పుణికి పుచ్చుకున్నాడు. పేకాట వ్యసనానికి బానిసగా మారిపోయాడు.

సూరిపండు తాతకి, పేకాట నిమిత్తం జోగారావు తాత అప్పిచ్చి వాళ్ళ ఆస్తి పడేసుకున్నాడు. సూరిపండు నాన్నకి జోగారావు నాన్న అప్పిచ్చి ఆ పది ఎకరాల పంటభూమిని పడేసుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేసి చూశాడు. ఏ వ్యసనాలూ లేని నరసింహం ఎంతటి అవసరంలో కూడా జోగారావు నాన్న దగ్గరకి అప్పుకోసం వెళ్ళలేదు. తన తండ్రికి జరిగిన అనుభవాన్ని అతనెప్పుడూ మర్చిపోలేదు. ఇప్పటివరకు కుటుంబ జీవితాన్ని ఆనందంగా గడిపాడు.

తాత ఆపిన ఆటని సూరిపండు ఎప్పుడైతే మొదలుపెట్టాడో, అప్పుడే ఆ కుటుంబానికి చెడ్డ రోజులు మొదలయ్యాయి. సూరిపండుకి అప్పిచ్చి తన తండ్రి చెయ్యలేని పని తను చేసి చూపించి, వాళ్ళ పంటభూమిని తమ భూమిలో కలిపేసుకోవాలని జోగారావు ఎత్తువేశాడు. సూరిపండు తండ్రి నరసింహం పేరున భూమి ఉంది కదా అని వెనక ముందు చూడకుండా లక్షలకి లక్షలు అప్పిచ్చాడు. అదిప్పుడు వడ్డీలు, చక్రవడ్డీలతో జోడీకట్టి 50 లక్షలకి వచ్చి కూర్చుంది.

సూరిపండు వాళ్ళ పంటభూమికి అంతే రేటు కట్టి కూర్చున్న జోగారావు, ఆపై ఒక్క వంద కూడా సూరిపండుకి అప్పు ఇవ్వలేదు. పేకాట ఆడక, చేతులు దురద పెట్టడం వల్ల గిలగిల్లాడిపోయాడు సూరిపండు. వాళ్ళ పంటభూమిని తనకి రాసిస్తే, మరో పది లక్షలు ఇస్తానని ఆశ చూపించాడు జోగారావు.

వెంటనే తండ్రిని కలసి పంటభూమిని తన పరం చెయ్యమని ఆజ్ఞ జారీ చేశాడు సూరిపండు. మళ్ళీ ఆ మాట ఎత్తితే కొడుకువని చూడకుండా నాలుక కోస్తానన్నాడు నరసింహం. కాళ్ళు చేతులు విరిచి మంట పెట్టి భోగినాడు చలి కాగుతానన్నాడు. తండ్రిగారి ఉగ్రనరసింహావతారం చూసి గజగజా వణికిపోయాడు సూరిపండు.

"నీ తాతగారి ఆస్తేమీ లేదు నా దగ్గర. ఇది నా స్వార్జితం. కష్టమంటే ఏమిటో తెలిసినవాణ్ణి కాబట్టి నీకా దుస్థితి కలగకూడదని నీకోసం చెమటోడ్చి సంపాదించాను. కానీ నీ తాతలా వ్యసనాలకి పంటభూమిని ధారాదత్తం చేస్తానంటే నేను అంగీకరించను. నా ఆస్తిని అనాథలకైనా రాస్తానుగానీ నీకు మాత్రం దక్కనివ్వను. నీ దిక్కున్న చోట చెప్పుకో..పోరా.. పో!" అంటూ దిక్కులు పిక్కటిల్లేలా తండ్రి సింహగర్జన చేసేసరికి ఇంటి దగ్గర జరిగిన దృశ్యాన్ని సినిమా రీలులా జోగారావు కళ్లముందు తిప్పాడు సూరిపండు.

ఆ దెబ్బతో జోగారావు లబోదిబోమన్నాడు. అత్యాశకు పోయి వీడికి అప్పు ఇచ్చానని గుండెలు బాదుకున్నాడు. ఆ గుండె చప్పుడు విన్న జోగారావు నాన్న విషయమంతా తెలుసుకుని, కొడుకుని చివాట్లు పెట్టాడు. తిట్టకూడని తిట్లు తిట్టాడు. తరతరాలుగా వడ్డీ వ్యాపారం చేస్తూ ఇతరుల ఆస్తులు కలిపేసుకునే తమ ఇంట చెడబుట్టావన్నాడు. అప్పటికే తల వాచిపోయిన జోగారావు సూరిపండు దగ్గరికి పరుగు తీశాడు. తను అప్పిచ్చిన 50 లక్షలు ఉన్నపళాన తీర్చమని కూర్చున్నాడు. ఇప్పటికిప్పుడు తీర్చటం కుదరదు కాబట్టి తన తండ్రిని ఒప్పించడానికి కాస్త గడువు కావాలని కోరాడు. అతడితో పేకాట ఆడి బాగా సంపాదించిన మిత్రులంతా సూరిపండుకి వత్తాసు పలికారు. జోగారావు నెల రోజులు గడువు ఇచ్చాడు. గడువు పూర్తయింది.

"అప్పు తీర్చు" అని అడిగాడు జోగారావు.

"అప్పు తీర్చడానికి అప్పు దొరకలేదు" చెప్పాడు సూరిపండు.

"తీర్చలేనివాడివి గడువు ఎందుకు అడిగావు?"

"అడగకుండానే వరం ఇస్తున్నట్టు గడువు ఇస్తున్నప్పుడు కాదనడం ఎందుకని తీసుకున్నాను"

ఆ మాటతో జోగారావుకి చిర్రెత్తుకొచ్చింది. కానీ ఏం చెయ్యలేకపోయాడు. అప్పటివరకు అక్కడే ఉన్న సూరిపండు పేకాట మిత్రులు, గడువు ఇప్పించిన

తమ మర్యాద ఇక దక్కదని చల్లగా జారుకున్నారు.

"అదంతా నాకు తెలీదు. నీ తల తాకట్టు పెట్టయినాసరే, నా అప్పు తీర్చు!" అంటూ కోపంగా చూశాడు జోగారావు.

"నా తల తాకట్టు పెట్టుకునేవాణ్ణి నువ్వే చూపించి నీ డబ్బు నువ్వు తీసుకుని, నాకు పదో పరకో ఇచ్చి పుణ్యం కట్టుకో. వారం రోజులుగా పేకాట ఆడక చేతులు మహా దురద పెడుతున్నాయి" అన్నాడు సూరిపండు.

జోగారావు అతని అనుచరులు కొట్టాలని ముందుకొచ్చేసరికి ఇక మర్యాద దక్కదని అక్కడినుంచి పారిపోయి, హైదరాబాద్‌కి వచ్చి పడ్డాడు సూరిపండు.

* * *

"అదీ కథ..." అన్నాడు జోగారావు.

"అంటే.. అతడి తల తాకట్టు పెట్టడానికి వాణ్ణి పట్టుకోవాలన్నమాట" అంతా తెలిసిపోయినట్టు తలవూపాడు పెద్ద మనిషి.

"నీ మొహం. వాణ్ణి పట్టుకుని అప్పగిస్తే ఆ తర్వాత మా నాన్న, వాళ్ల నాన్న ఊరి పెద్దల ముందు తేల్చుకుంటారు. ఎంత లేదన్నా సూరిపండు వాళ్ళ పంటభూమి ఇప్పటి రేటునుబట్టి కోటి రూపాయలపైనే పలుకుతుంది. సగం భూమి మాకిచ్చినా చాలు! ఇప్పుడు వాణ్ణి పట్టుకున్నవాళ్ళకి పది లక్షలు ఇచ్చినా నాకు నష్టం లేదు. భవిష్యత్తులో పెరిగే ఆ భూమి రేటుతో మాకు వడ్డీ మీద వడ్డీ, అంటే చక్రవడ్డీ కూడా వచ్చేస్తుంది. ఇక కబుర్లు ఆపి వాణ్ణి పట్టుకోవయ్యా పెద్దమనిషీ.." అంటూ పరుగు వేగం పెంచాడు.

"ఒకవేళ మేమంతా కలసి వాణ్ణి పట్టుకుంటే.." చివరి యక్షప్రశ్నను సంధించాడు పెద్దమనిషి.

వాళ్ళ పక్కనే పరుగులు తీస్తూ ఆ కథను విన్నవాళ్లు రెట్టించిన ఉత్సాహంతో సూరిపండుని పట్టుకోవడానికి కంకణాలు కట్టుకుని పరుగు వేగం పెంచారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Money+And+Bullets**

* * *